# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 24 ఆగస్టు 2022

## నకిలీ పట్టాల తయారీలో ఇరువురు అరెస్ట్ - డిఎస్పీ వంశీధర్ గౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్.

**బద్వేలు, ఆగష్టు 23 ప్రభాతవార్త :**

బద్వేలులో నకిలీ పట్టాల తయారీలో మంగళవారం ఇరువురిని అరెస్ట్ చేసి వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకూ రెవిన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మరియు రెవిన్యూ రికార్డుల పరిశీలన ద్వారా ముద్దాయిల వద్ద నుండి సేకరించిన రికార్డులు, నకిలీ సీళ్ళ ద్వారా నేరం నిరూపితమై ఈ కేసులో అరెస్ట్ కాబడిన ముద్దాయిలపై వారం లోపు కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేయడం జరుగుతుందని, రెవిన్యూ అధికారులు ఇచ్చే సమాచారం ద్వారా గానీ, ఎవరైనా స్వచ్ఛందంగా బద్వేలులో నకిలీ పట్టాలు తయారీ, ఆక్రమణల గురించి ఇచ్చే సాక్ష్యాధారాల ద్వారా గానీ ఎవరి పైన అయినా ఈ నకిలీ పట్టాల తయారీ, ఆక్రమణల గురించి రుజువైనట్లయితే వారిని కూడా అరెస్ట్ చేసి వారి పై కూడా అదనపు ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టంగుటూరిని ఆదర్శంగా తీసుకోండి

### - జిల్లా కలెక్టర్, ఎస్పీల పిలుపు



**రాయచోటి, ఆగస్టు 23ప్రభాతవార్త:**

టంగుటూరి ప్రకాశం పంతులను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్పీ హర షవర్ధన్‌రాజులు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్, ఎస్పీలు ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుతం సమాజంలోని ప్రజలందరూ గతంలో పనిచేసిన ఆదర్శ మూర్తులను మార్గదర్శకంగా తీసుకొని ముఖ్యంగా యువత సన్మార్గంలో పయనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, జిల్లా ఎనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సందప్ప, వివిధ శాఖల అధికారులు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## అన్ని జిల్లాల అధికారులతో వీసీ ద్వారా సమీక్షించిన ముఖ్యమంత్రి









**కడప/ రాయచోటి ఆగస్టు 23 ప్రభాతవార్త :**

జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఉపాధి హామీ పథకం, నాడు-నేడు, అర్బన్ హెల్త్ క్లినిక్స్, గృహ నిర్మాణాల పురోగతి, టిడ్కో రిజిస్ట్రేషన్లు, జగనన్న భూ హక్కు, భూ రక్షా, స్పందన అర్జీలు, ల్యాండ్ ఆక్యుపేషన్ తదితర అంశాలపై.. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జిల్లా జాయింట్ కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పనుల్లో లేబర్ బడ్జెట్ ఎంత, ప్రాధాన్య భవనాల నిర్మాణం సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, నాడు నేడు కింద నాడు నేడు క్రింద ఎంత మేర పనులు పురోగతిలో ఉన్నాయని, హెల్త్ పరంగా ఉన్న అంశాలపై రివ్యూ జరుగుతుందని అన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇంటి స్థలాలు, గృహ నిర్మాణ కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో ఉన్న టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పై వెంటనే చర్యలు తీసుకొని అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమాధానాలు ఇవ్వాలని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు స్పందన వచ్చిన అర్జీల సమాధానాలను ఆన్లైన్లో ఉంచాలని అన్నారు. జిల్లాలో భూ సేకరణ పనులలో వేగవంతం చేసి నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ యదుభూషణ రెడ్డి, డిఆర్డిఎ పి డి పెద్దిరాజు, హౌసింగ్ పిడి కృష్ణయ్య, కడప, బద్వేలు, పులివెందల, జమ్మలమడుగు ఆర్డీవోలు ధర్మ చంద్రారెడ్డి, వెంకటరమణ, వెంకటేష్, శ్రీనివాసులు, స్పెషల్ కలెక్టర్ లు రామ్మోహన్, రోహిణి, అనుడా వైస్ చైర్మన్ శ్రీలక్ష్మి, సిపిఓ వెంకట్రావ్, జిల్లా కోఆపరటివ్ ఆడిట్ ఆఫిసర్ శ్రీనివాసులు రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా,డిఆర్ఓ సత్యనారాయణ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రయారిటీ భవన నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు సకాలంలో డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ భవన నిర్మాణాలు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు చేరువ చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు అక్టోబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. 3,966 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు డిసెంబర్ నాటికీ పూర్తి పూర్తిచేసే విధంగా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ స్కూల్స్, ఆస్పత్రులపై సమర్ద పర్యవేక్షణ ఉండాలని ఫిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక ఫోన్ నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 2 నాటికీ గ్రామాల్లో జగనన్న భూహక్కు, భూరక్ష సర్వే పూర్తయ్యే టట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మరింత సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ ల భవన నిర్మాణాలు నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సంబంధిత అధికారులను హెచ్చరించారు. నాడు- నేడు పనులకు సంబంధించి క్వాలిటీ మెటీరియల్ వాడి పనులన్నీ నాణ్యతతో చేపట్టా లన్నారు. జగనన్న భూ హక్కు, భూరక్ష కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పడిన తర్వాత సర్వేయర్లు, వీఆర్వోలసమస్య లేదన్నారు. అధికారులు సర్వే సిబ్బంది సమన్వ యంతో పనిచేసి జగనన్న భూ హక్కు మరియు భూరక్ష కార్యక్రమా న్ని నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇసుక, సిమెంట్, స్టీల్ సమస్య లేకుండా లబ్ధిదారులకు సకాలంలో అందించాలన్నారు. జగనన్న లేఅవుట్లు సుందరంగా రూపుదిద్దుకునే విధంగా లేఅవుట్లలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓడిలు స్పందన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. అర్జీదారులకు పంపే ఎం డార్స్మెంట్ క్వాలిటీ గా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలు, ప్రభుత్వ అవసరాలకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు.

## వినాక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం : కలెక్టర్, ఎస్పీ






**రాయచోటి ఆగస్టు 23 ప్రభాతవార్త :**

అందరి సమన్వయంతో జిల్లాలో వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజులు తెలిపారు. లిమంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గణేష్ ఉత్సవాల శాంతి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ....అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత బక్రీద్ పండగ పురస్కరించుకొని మొదటి శాంతి కమిటీ సమావేశం నిర్వహించుకున్నామని, జిల్లాలో చాలా ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకున్నామన్నారు. అలాగే రెండవ శాంతి కమిటీ వినాయక చవితి పురస్కరించుకొని ఈ సమావేశం నిర్వహించుకున్నామన్నారు. గణేష్ ఉత్సవాలను కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. అలాగే గణేష్ ఉత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెల్లిగల్లు ప్రాజెక్టు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాల విగ్రహాల ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జనం వంటి పలు అంశాలపై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకున్నామని, అదే తరహాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకుందామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మత సామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించుకుందామన్నారు. ఎవరెవరు ఏ ప్రదేశంలో ఎన్ని అడుగుల వినాయక విగ్రహం ఏర్పాటు చెయ్యదలిచారో ఆ వివరాలను సమీప పోలీస్ స్టేషన్లో తెలియజేసి విగ్రహం ఏర్పాటుకు అనుమతి పొందాలన్నారు. వినాయక మండపం దగ్గర కానిస్టేబుల్, హెూంగార్డు ఉంచుతామని తెలిపారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. పండుగను శాంతియుతంగా నిర్వహిస్తారనే నమ్మకం ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గణేష్ ఉత్సవాలలో పోలీసు అధికారులను ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్ ఓ సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ భాష, ఆర్డీఓలు రంగస్వామి, మురళీ, కోదండరామిరెడ్డి, శాంతి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**రాయచోటి, ఆగస్టు 23ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమర యోధుడు,ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కెదురుగా ధైర్యంగా ఛాతీ చూపించి ఆంధ్ర కేసరి అని పేరు పొందినారు. నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయిన ఆయన జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి చేపట్టిన అనేక ఉద్యమాలలో పాల్గొని దేశం పట్ల తన భక్తిని చాటిన గొప్ప సమరయోధుడు మన ప్రకాశం పంతులు ఆ మహనీయుని పోరాట పటిమను, కార్యదక్షితను, ప్రజా సేవ చేయాలనే ఆయన సంకల్పాన్ని నెమరు వేసుకుంటూ మనం ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) వి.బి. రాజ్ కమల్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి రవి కుమార్, రాయచోటి డిఎస్పి పి. శ్రీధర్ , రాయంపేట డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ కృష్ణ మోహన్ గారు, ఆర్ఐలు, పలువురు ఆర్ఎస్ఐలు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

### – ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్



**కడప క్రైం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ఏపీ ప్రతమ సీఎం ఆం ధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న ప్రస్తుత ప్రకా శం జిల్లా వినోద రాయునిపాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంప తులకు జన్మించారు. నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఏపీకి మొదటి సీఎం అయిన ధీరోదాత్తుడని కొనియాడారు.ఏఆర్ అదనపు ఎస్పీ మహే ష్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, జార్జ్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు, డీఎస్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



**దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యుడు రఘు రామిరెడ్డి తెలిపారు. మండలంలోని నారాయణపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ ఫలాలు అందని వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అందజేస్తామన్నారు. కొందరు మహిళలు, రోడ్లు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. వాటిని పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సిమెంటు రోడ్లు వేయాలని కోరగా ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 20లక్షలు కేటాయించారని వాటి ద్వారా రోడ్లు వేస్తారన్నారు. అలాగే గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచి గుర్రాల రమణమ్మ, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, తహసీల్దారు రమాకుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోండి

### పీస్‌కమిటీ సభ్యుల సమావేశంలో ఆర్డీఓ మురళి



**మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

వినాయకచవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. మంగళవారం సాయంత్రం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం లో వినాయకచవితి ఉత్సవాలకు సంబంధించి డిఎస్‌పి రవిమనోహరాచారి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళలతో కలసి పీస్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పట్టణంలోగాని, గ్రామాల్లో గానీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే స్థలాన్ని ముందస్తుగా సంబంధిత ఎస్ఐ పరిశీలించిన తరువాత అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, ఇతరులకు ఇబ్బంది లేకుండా విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. శాంతియుత వాతావరణంలో పండగ జరుపుకోవా లన్నారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో కూడా ఊరేగింపులకు అనుమతి పొందా లన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. భక్తిభావాన్ని పెంపుదించుకునేందుకు కృషి చేయాలన్నారు.

## కేంద్ర కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**కడప లీగల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

కడప కేంద్ర కారాగారాన్ని మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.సోలమన్‌రాజు, సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవితలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మహిళలు, పురుషుల ఖైదీలతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదుల యొక్క విధి విధానాలు తెలిపారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అందుకు పరిష్కార మార్గాలు చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పురుషులు, మహిళల కేంద్ర కారాగార సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్‌లు, జైలర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను చితకబాదిన వార్డెన్



పుల్లంపేట హాస్టల్‌లో చెయ్యి దెబ్బతిన్న విద్యార్థి

**పుల్లంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలంలోని శ్రీరాములుపేటలో ఉన్న వసతిగృహంలో వార్డెన్ హరి విద్యార్థులను చితకబాదడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఒక విద్యార్థికి చేయి దెబ్బతగలడంతో వైద్యశాఖ అధికారులు కట్టు కట్టారు. ఈ హాస్టల్లో విద్యార్థులు కరెంటు పోవడం వల్ల గట్టిగా అరిచి కేకలు వేయడంతో కోపోద్రిక్తుడైన వార్డెన్ వీరిని చితకబాదినట్లు సమాచారం. దాదాపు 20 మందికి పైగా చిన్న చిన్న దెబ్బలు తగలడం, ఒక విద్యార్థి చేతికి దెబ్బ తగలడం జరిగింది. విషయం తెలుసుకొన్న ఎంపిపి బాబుల్‌రెడ్డి హుటాహుటిన హాస్టల్‌కు చేరుకొని విద్యార్థులను పరామర్శించి వైద్యశాఖ నుంచి సిబ్బందిని పిలిపించి వారికి వైద్యం ఇప్పించారు. ఇటీవలే కొత్తగా ఇద్దరు వార్డెన్‌లు రావడం, పాతవార్డెన్‌లు ఇద్దరు బదిలీ కావడంతో కొత్త వార్డెన్లో హరి అనేవ్యక్తి విద్యార్థులపై చేయి చేసుకోవడంతో ఈ సంఘటన జరిగింది.

## నగర వాసికి రూ.10 లక్షల సి.ఎం. రిలీఫ్ ఫండ్

### బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



**కడప కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రత్యేక చొరవతో.. నగరానికి చెందిన పద్మనాభ సోమయజుల బాల సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి అనారోగ్యం భారీ నుండి బయటపడనున్నారు. వివరల్లోకెళితే.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కడప నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పద్మనాభ సోమయజుల బాల సుబ్రహ్మణ్యంను వైద్యం నిమిత్తం.. చెన్నైలోనిఒ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించడం జరిగింది. అతనికి శస్త్ర చికిత్సల కోసం వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ సాయం అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషను ఆశ్రయించి విషయాన్ని ఆయనకు వివరించారు. వెంటనే స్పందించిన అంజాద్ బాషా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా.. రూ.10.లక్షలు మంజూరు చేస్తూ... సీఎం రిలీఫ్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 లక్షల ఎల్.ఓ.సి. మంజూరు పత్రాన్ని మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషకు కృతజ్ఞతలు తెలుయజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రమాదకరమైన ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించాలి

### విద్యాశాఖ అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్





**కడప, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటిస్తేనే.. పాఠశాలల అభివృద్ధితో పాటు.. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పడుతాయని కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలులో విద్యాశాఖ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విజయరామరాజు హాజరు కాగా జేసీ సాయి కాంత్ వర్మ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ గురువుల చేతిలో మాత్రమే ఉందని వారి బంగారు భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే విధంగా క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని ప్రధానంగా జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మఒడి, మనబడి నాడు నేడు, జగనన్న గోరుముద్ద లాంటి బృహత్కరమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమాలు చక్కగా అమలు కావడానికి విద్యాశాఖలోని ప్రతి అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అన్ని విషయాలలో మన జిల్లా మరింత మెరుగైన స్థితిలో ఉండడానికి ఉపాధ్యాయులు సమన్వయం చేసుకుంటూ వెళ్లాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి నైతిక విలువలు మరింత పెంపొందించడానికి పాఠశాలలో హాజరయ్యే విద్యార్థులు అందరూ కూడా సరైన సమయానికి హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించాలన్నారు. అలసత్వం వహించిన ఉపాధ్యాయుల పైన మరియు సంబంధిత అధికారుల పైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. నాలుగు విషయాల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అందులో ప్రధానంగా జగనన్న విద్యా కానుక ద్వారా ప్రతి విద్యార్థికి యూనిఫామ్,టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, షూస్ సాక్స్ లు డిక్షనరీలు అందరికి అందజేయాలని తెలిపారు.అదే విధంగా మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా నాణ్యమైన పనులు చేపట్టాలని ఈ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పోషకాలతో కూడిన రూపొందించబడిన మెనూ అమలయ్యే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కన్సిస్టెన్సీ రిథమ్ యాప్ ద్వారా ప్రతిరోజు పాఠశాలలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేసుకోవాల్సిందిగా తెలిపారు. జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ఐటమ్స్ అన్నీ కూడా సంబంధిత విద్యార్థులకు చేరాలని చెరకుండా స్టాక్స్ ఇంకా మండల కేంద్రంలోని స్కూల్ పాయింట్లో గాని ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడి మునీర్ ఖాన్, ఏఎస్ఓ లు జ్వాలాపతి, బ్రహ్మానందరెడ్డి, సీఎంఓ గంగిరెడ్డి, ఏఎంఓ ధనలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, మానిటరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయండి

### సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీష పిఎస్





**రాయచోటి, ఆగస్టు 23ప్రభాతవార్త:**

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం పురోగతి పై ఏపీఎండిసి, రాజంపేట ఆర్ డిఓ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్‌అండ్‌ఆర్‌కు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు...ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు, సర్వే నెంబర్ వారీగా ఎంత పేమెంట్ జరిగిందో ఆ వివరాలను తయారుచేయలన్నారు. అర్హులైన వారు ఎవరు కూడా నష్ట పోకుండా వేరిపై చేయాలన్నారు. ఎంత మందికి పట్టా ఉంది, ఎంత మందికి డికెటి పట్టా ఉంది...వంటి వివరాలను తయారుచేయాలన్నారు. అన్ని ఒరిజినల్ రికార్డులు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మీ దగ్గర ఏదో ఒక డ్యాక్యుమెంట్ ఉంటే ఇవ్వండి...మీకు సహాయం చేస్తాం అని రైతులకు తెలియజేయలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు కేసులు ఏమైన ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. భూసేకరణకు త్వరగా నిధులు ఇవ్వాలని ఏపీఎండిసి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, రాజంపేట ఆర్డీఓ కోదండరామిరెడ్డి, ఏపీఎండిసి సిపిఓ రమణ, ఓబులవారిపల్లి తహసీల్దార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వార్త



## చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

### తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి శివరామ్



మైదుకూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మైదుకూరు మంగళవారం మార్కెట్ కూడలి పార్టీ కార్యాలయంలో తెదేపా నేతలు,నిరుద్యోగ యువత తో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ మాట్లాడుతు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, పోలీసు ఇతర శాఖలలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఇరవై వేల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల ఇరవై ఐదో తేదిన నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చలో కలెక్టర్ రేట్ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని, కావున జిల్లాలోని విద్యార్థి, యువజన సంఘాలు, నిరుద్యోగ యువత, పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప నుండి నిరుద్యోగ హక్కుల సాధనకు, పోరాటానికి శ్రీకారం పలకాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు దాసరి బాబూరావు, తెదేపా జిల్లా కార్యదర్శి కొండపేట షరీఫ్,నిరుద్యోగ నాయకులు కె.గురుమోహన్, షేక్ ఆసీఫ్,రాజు లతో కలిసి చలో కలెక్టరేట్ పోస్టర్ ఆవిష్కరించారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి . అర్హత కలిగిన పురుష, స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను 23వ తేదీ నుండి 25వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ నాయుడు తెలిపారు. 8 గ్రామ పంచాయతీలలో 11 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అల్లాడుపల1. చియ్యపాడు. బీసీ మహిళ. ఖాదర్ పల్లి 1 . .పల్లవోలు బీసీ .ఎస్సీ. నాగులపల్లి ఎస్సీ .ఎస్టీ లక్ష్మీపేట 1. విశ్వనాధపురం బీసీలకు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

## 28న జింకా వెంకటసుబ్బయ్య శత జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ఈ నెల 28వ తేదీ ఆదివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో చేనేత ఉద్యమ స్ఫూర్తి ప్రధాత జింకా వెంకటసుబ్బయ్య శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆయన కుమారుడు రచయిత జింకా సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ 28న జింకా వెంకటసుబ్బయ్య శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ సందర్భంగా రక్తదానం, వస్త్రదానం, సావనీర్ ఆవిష్కరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సేవా సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పసుపల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



చాపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త

సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు. తెలుగు తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాపాడు గ్రంథాలయాధికారి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## యూఎంఎఫ్ ఆధ్వర్యంలో టంగుటూరి 150వ జయంతి



కడప వైద్య విభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

తెలుగు వారి ఆత్మస్థైర్యానికి, ఆంధ్ర పౌరుషానికి నిలువెత్తు నిదర్శనం టంగుటూరు ప్రకాశం పంతులు అని యూఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎ.రఫీక్‌ఖాన్ అన్నారు. మంగళవారం హబీబుల్లా వీధిలోని వారి కార్యాలయం నందు టంగుటూరి 150వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, జిల్లా ఎన్టీఆర్, ఎన్‌బీకే అభిమాన సంఘం నాయకులు అల్లాబకాష్, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ షేర్‌షా వార్ సాహెబ్, సంఘ సేవకులు శ్రీను, కరీంబాషా పాల్గొన్నారు. కడప నగరంలోని 7 రోడ్ల కూడలి నందు టంగుటూరి విగ్రహం ఏర్పరచడం విశేషమని మన రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కూడా వారు సేవలు అందించారని ఆయన సేవలను గుర్తు చేశారు.

## అధిక ధరలపై కాంగ్రెస్ సంతకాల సేకరణ



కడప వైద్య విభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను ఆకాశమే హద్దుగా తీసుకుపోతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా నేతలు మంగళవారం చింతకొమ్మదిన్నె ప్రాంతంలోని పెట్రోలు బంక్‌లో వినియోగదారుల నుంచి అభిప్రాయాలు, సంతకాల సేకరణ చేపట్టారు. మండల అధ్యక్షుడు శ్రీనివాసులు నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి సరుకు ధరలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో, దేశంలో పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. 2024లో రాహుల్ గాంధీ ప్రధాని హోదాలో తప్పకుండా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావుతో పాటు సి.కె.దిన్నె మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కాంగ్రెస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, ఎన్ఎస్‌యూపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, యూత్ కాంగ్రెస్ రీసర్చ్ విభాగం రాష్ట్ర ఛైర్మన్ విజయ్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఆరీఫుల్లా, జిల్లా బీసీ సెల్ ఛైర్మన్ నూకల చిన్న కుళాయప్ప, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు వేణుగోపాల్, అరుణ నాయక్, సూర్యుడు, అలెక్స్, సురేష్, సత్యం పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 151 జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణం స్థానిక రామశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో మంగళవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరు వెంకట రమణయ్య పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, విశ్రాంత తెలుగు పండితులు వి.యం.భాస్కర్ రాజులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట రమణయ్య మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారని, స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఆంధ్రకేసరి బిరుదు పొందారన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత వైమానికదళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట కొండయ్య గ్రంథాలయ రికార్డు అసి స్టెంట్ ఇబ్రాంసాహెబ్ శ్రీనివాసులరెడ్డి, బాష్కరరెడ్డి, కుమారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల అందరికీ సంక్షేమ ఫలాలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కుల మతాలకు రాజకీయలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం సాయంత్రం స్థానిక 33 వ వార్డులో వైసిపి వార్డు ఇంచార్జ్ అగ్గారపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవాంగ కళ్యాణ మండపం నుంచి ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగులు చూడక పేదరికమే ప్రామాణికంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు 33వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా మూడు సంవత్సరాల కాలంలో మహిళలకు నేరుగా వారి ఖాతాలలో 4 కోట్ల 58 లక్షల 8వేల 68 రూపాయలు నగదు జమ చేశామన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, ఇర్ఫాన్ భాష, కమాల్ భాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ 30వ వార్డు వైసిపి ఇంచార్జ్ మీగడ చంద్రశేఖరరెడ్డి ఎద్దుల రాయపరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు ఆడిట్ తప్పనిసరి



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

సర్వ శిక్ష అభియాన్‌కు సంబంధించిన స్కూల్ గ్రాంట్,స్కూల్ కాంప్లెక్స్ గ్రాంట్ 2021-22 సంవత్సరంనకు సంబంధించి ప్రొద్దుటూరులోని శ్రీ రమణ మహర్షి ఉన్నత పాఠశాలలో ప్రొద్దుటూరు డివిజన్లకు సంబధించిన పాఠశాలలకు మంగళవారం ఆడిట్ జరిగినది. ఈ ఆడిట్ జిసి రెడ్డి అసోసియేట్స్ ద్వారా నిర్వహించారు. ఆడిట్‌లో చార్టెడ్ అకౌంటెంట్ వి సిద్ధారెడ్డి, బ్రదం పాల్గొన్నారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



ములకల చెరువు, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మండలంలోని సోంపల్లి 1, సోంపల్లి 2 సచివాలయాలను ఎంపీడీవో రమేష్‌బాబు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మండలంలోని అన్ని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ఆరా తీశారు. సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీల, ఉమామహేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ జయచంద్రకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



బద్వేలు అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం సంజీవని హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సంజీవని హాస్పిటల్ డా॥ కోటా సుమన్, వై.వి.సరస్వతి తెలియజేశారు. మంగళవారం 'వార్త' విలేకరితో వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 28వ తారీఖు ఆదివారం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిభిరంలో స్త్రీ, గర్భ సంబంధిత వైద్య నిపుణులు డా॥ సముద్రాల పవిత్ర, జనరల్ మెడిసిన్ మరియు షుగర్ వ్యాధి నిపుణురాలు వై.వి.సరస్వతి, కీళ్ళ మార్పిడి వైద్య నిపుణులు డా॥ జె.జిష్ణు, చర్మ వ్యాధులు మరియు కాస్మోటిక్ నిపుణులు డా॥ పి.మానసల ఆధ్వర్యంలో ఉచిత మెగా శిభిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున సంజీవని హాస్పిటల్ వారి సేవలను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## జూపూడిని సన్మానించిన జైభీమ్ మాల మహాసేన నాయకులు



కడప కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

కడప పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌ను జైభీమ్ మాల మహాసేన సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మంగళవారం కడప రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జూపూడి ప్రభాకర్‌ను జైభీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్‌కుమార్, ఉపాధ్యక్షురాలు చైతన్యలు కలిశారు. డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని, జై భీమ్ మాల మహాసేన డైరీని బహూకరించారు. జైభీమ్ మాల మహాసేన చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వినోద్‌కుమార్, చైతన్య, బండి ప్రసాద్, శివ, చెన్నయ్య పాల్గొన్నారు.

## నేడు మంగంపేటలో ఆధ్యా మెడికల్ వైద్య శిబిరం



ఓబులవారిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ హెల్త్ సెంటర్ మంగంపేట ఆధ్యా మెడికల్ సర్వీస్ ద్వారా అనుభవజ్ఞులైన స్పెషలిస్టులతో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ క్యాంప్ నిర్వాహకులు ఎండీ జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆరోగ్య కేంద్రంలో ఆధ్యా మెడికల్ సర్వీస్ కేంద్రంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శిబిరానికి సేవలు అందించేందుకు తిరుపతి నుంచి పలువురు వైద్యులు హాజరవుతున్నారన్నారు. షుగర్ వ్యాధి నిపుణులు, ఒంటికి చెందిన వ్యాధులు, జ్వరం తదితర సీజనల్ వ్యాధులకు వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డా.శ్రీనివాసరావు, కంటి వ్యాధి నిపుణులు డా.అగర్వాల్ ఆసుపత్రి, (తిరుపతి) డా.సింధు, షుగర్ వ్యాధి నిపుణులు (తిరుపతి) డా.మోహన్ ఆసుపత్రి డా.విజయ్ జ్వరం మరియు వ్యాధి నిపుణులు డా. ఆరీఫ్ వైద్యులందరూ (తిరుపతి) వీకేర్ ఆసుపత్రి వైద్యులని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని అనారోగ్యంతో ఉన్న వారు సద్వినియోగం చేసుకొని వైద్య పరమైన చికిత్సలు చేయించుకోవాలని మేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారు.

## వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించిన ప్రభుత్వ

### సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు



కడప కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఇడుపులపాయలోని దివం గత సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సమాధి (ఘాట్)ని ఏపీ ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు దర్శించుకుని ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గరుడాద్రి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. వినోద్‌కుమార్, కడప నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చైతన్య, కార్పొరేటర్ చెన్నయ్య, వైఎస్.గణేష్‌రెడ్డి, కాసారావు వెంకటేష్, నాని, బాబి, లక్ష్మీనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజారావు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో జగన్‌ను తొలగించలేరు

### - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్



కడప కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఎంత మంది చంద్రబాబులు, పవన్‌కల్యాణ్‌లు వచ్చినా ప్రజల హృదయాల్లోంచి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తొలగించలేరని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. మంగళవారం మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనలేక వైఎస్ఆర్‌సీపీ విముక్త ఆంధ్ర పేరుతో టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి పోటీ చేసే యోచనలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఎంత మంది వచ్చినా, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా జగన్‌ను ఆయన చేసిన మంచి పనులు, సంక్షేమ ఫలాలతో ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్‌కు ఈ ప్రాంతంలో అడుగు పెట్టే హక్కుందా అని ఆయన ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు ఏకమైనా వైసీపీ విజయాన్ని ఆపలేరన్నారు.

## ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



పెండ్లిమర్రి, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి ఎస్.అల్తాఫ్ హుసేన్ తెలిపారు. ప్రజల ఆధార్ సేవలను ఇక నుంచి మండలంలోని రంపతాడు, పెండ్లిమర్రి సచివాలయ్లో జరుగుతాయన్నారు. 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు గల బాల బాలికలకు మరియు ఆ వయసులోని అందరికీ డ్రైన్‌లో ఆధార్ సేవలు జరుగుతాయని తెలిపారు. మండలంలోని పాత సంగటిపల్లె, చీమలపెంట, మాచనూరు సచివాలయ పరిధిలో గల ఆసక్తి గల యువకులు మొత్తం నాలుగు వాలంటీర్ల పోస్టులకు ఆన్‌లైన్‌లో 23వ తేదీ నుంచి 25 వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## ఈక్రాప్‌తోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి



లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకున్నప్పుడే ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని జిల్లా వ్యవసాయ శాఖ సలహా సభ్యులు, దిన్నెపాడు రవిరాజు సూచించారు. మంగళవారం దిన్నెపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ ఆర్బీకేల ద్వారా సెప్టెంబరు 15వ తేదీ లోపు ఈ పంట నమోదు చేసుకున్నప్పుడే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయి పరిహారంతో పాటు ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ, ఎరువులు, పంట మద్దతు ధరలతో పాటు అన్ని విధాలా ప్రతి రైతుకు మేలు జరుగుతుందన్నారు. ఏవోలు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు అశ్రద్ధ చేయకుండా విధిగా బాధ్యతగా అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాలతో పాటు రాయచోటి నియోజకవర్గంలోని ఆరకు మండలాల్లో రైతుల పంటను ఈ క్రాప్ చేయాలని ఆయన కోరారు.

## తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలిగా జి. నాగవేణి



రాయచోటి రూరల్, ఆగస్టు 23ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా రాయచోటి పట్టణానికి చెందిన నాగవేణిని నియమిస్తూ మంగళవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. గత పది సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో రాయచోటి పట్టణ మహిళా కార్యదర్శిగా, పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాగవేణిని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నియమించడం పట్ల పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయడంతో పాటు చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చి, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను, వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో నన్ను రాయచోటి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలిగా నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి, రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషాలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దిరేవుల సర్పంచి చంద్రమ్మ పేర్కొన్నారు. మంగళవారం మద్దిరేవుల ఈడిగపల్లెలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల రోజులుగా మద్దిరేవుల, ఈడిగపల్లె రెడ్డివారిపల్లె హరిజనవాడ సోములవాండ్లపల్లె గ్రామాల్లో మలేరియా జ్వరాలు విజృంభిస్తుండడంతో డా.రియాజ్‌బేగ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పంచాయతీ సెక్రటరీ ఆష్రఫ్ ఆలీ, సర్పంచి తుమ్మల చంద్రమ్మ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది గ్రీన్ అంబాసిడర్‌లతో గ్రామంలో నీటి తొట్లలో అబేట్, బ్లీచింగ్ చల్లించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ దీప్తి, ఏఎన్ఎం విజయ, రామచంద్రరెడ్డి, ఆశాలు అరుణ, కళావతి, ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు జయమ్మ, నాగార్జున, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి మృతి



కాశినాయన, ఆగస్టు 23ప్రభాతవార్త:

మండలంలోని వద్దెమాను గ్రామానికి చెందిన పోలు శ్రీనివాసులురెడ్డి (34) మనస్థాపంతో సరిలేరు డ్యామ్‌లో దూకి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మద్యానికి బానిసై గ్రామంలో జులాయిగా తిరుగుతూ, పెళ్లి కాలే దు, వారి అన్నదమ్ములు డబ్బులు ఇవ్వడం లేదని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్పీడ్ బ్రేకర్ల వద్ద హెచ్చరిక గుర్తులు లేక పొంచి ఉన్న ప్రమాదాలు



ఓబులవారిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

కడప – చెన్నై ప్రధాన రహదారి మంగంపేట అగ్రహారం, బి.కమ్మపల్లె క్రాస్ రోడ్డు వద్ద రోజు రోజుకు తరచూ ప్రమాదాలు అధికమవడంతో ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి స్పీడు బ్రేకర్లు వేశారు. అయితే ఈ పనులు చేపట్టడం ఎంతో శుభ పరిణామమని వాటికి స్పీడ్ బ్రేకర్ల వద్ద లైన్ గుర్తులు లేక భారీ వాహనాలు అధిక వేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురై వాహనాలు అదుపు తప్పి బోల్తా పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. మరికొంత మంది ద్విచక్రవాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు. అందువల్ల సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్ల వద్ద హెచ్చరిక లైన్లు వేసి ప్రమాదాలు అరికట్టాలని వాహనదారులు, ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

## కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి



కడప వైద్య విభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

కావలి పట్టనం ముసునూరు ఎస్సీ కాలనీకి చెందిన దళితుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారణమైన వైసీపీ వారిని శిక్షించాలని, వారి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపాటి మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభఉత్వం గద్దెనెక్కిన 3 సంవత్సరాల నుంచి అధిక సంఖ్యలో దళితుల మీదనే జరిగాయి. దళిత డా.సుధాకర్ నుంచి మొదలు పెట్టి ఇప్పటి కరుణాకర్ హత్య వరకు ఎన్నో రకాల హత్యలు, దాడులు జరిగాయని కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్, మాజీ శాప్ డైరెక్టర్ జయచంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, మాజీ రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ ఎటగిరి రామ్‌ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, టీడీపీ నాయకుడు ఎంపీ సురేష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు అనిల్, కమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు, కమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదదర్శి చెన్నూరు రామ్ ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి రాయుడు మరియు జిల్లా నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## మసీదు స్థలాన్ని కబ్జా చేయడం సరికాదు



కడప వైద్య విభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:

కడప నగరంలోని రామకృష్ణ హైస్కూల్ ఆవరణంలో మసీదు స్థలాన్ని కబ్జా చేయడం సరి కాదని దర్గా మేనేజ్‌మెంట్ కమిటీ సలీంబాషా అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1860లో దర్గాకు సంబంధించిన స్థలం దర్గా కమిటీ నిర్ణయం మేరకు వివాదాల్లో ఉందని ఆ స్థలం నీకు తెలియనంత వరకు ఎవరూ ఏమీ చేయకూడదని కమిటీ సభ్యులు తెలిపారు. మసీదు స్థలాన్ని వ్యక్తిగతంగా కొందరు ఆక్రమించుకునేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు తెలిపారు. మసీదుకు సంబంధించిన స్థలం 6 ఎకరాల 99 సెంట్లు కేటాయించారన్నారు. ఇటీవల హైస్కూలు సభ్యులుగా ఉన్న వారు కొంత మంది ఆ స్థలాన్ని కాజేయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కడప జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బాబు బాయ్, పాపులర్ ఫ్రంట్ ఛైర్మన్ జాకీర్ హుసేన్, మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు దస్తగిరి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహ్మద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలి

### నమోదు ప్రక్రియను పరిశీలించిన ఏడిఏ



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏడిఏ నాగరాజు

బద్వేలు రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంత రాజపురం పంచాయతీ సమీపంలో ఉన్నటువంటి పంట పొలాలను మంగళవారం ఏడిఏ నాగరాజు పరిశీలించారు. అనంతరం వారు రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాలు కలిగిన రైతులు ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలని, వ్యవసాయ భూములలో పంటలు సాగు చేసిన రైతులందరూ ఇ-క్రాప్ ప్రక్రియ పై అవగాహన కలిగి తప్పనిసరిగా వారి వివరాలను ఇ-క్రాప్ నందు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిద్దా రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అక్రమ అరెస్ట్ తగదు

బద్వేలు రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యా రంగ సమస్యల పరిష్కారానికై శాంతియుతంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ఉద్యమాన్ని అణచివేయాలనే ధోరణితో విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం, అక్రమ అరెస్ట్ చేయడాన్ని డివైఎఫ్ఐ, యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందన్నారు. శాంతియుతంగా వామపక్ష, విద్యార్థి సంఘాలు విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తే ప్రభుత్వం బంద్‌ను అణిచివేసేందుకు అక్రమ కేసులతో విద్యార్థులను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి షాకీర్, సురేష్ తదితర డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



ములకల చెరువు, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ములకల చెరువు మండల కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రకేసరిగా పేరు గాంచిన ఏపీ మాజీ సీఎం టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి స్థానిక తహసీల్దారు కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు వారి తెగువకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకాశం పంతులు త్యాగనిరతిని గుర్తు చేసుకున్నారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంపీపీ పోలీసుల ఉమామహేష్, సర్పంచి జయచంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, రామచంద్ర, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం



ములకల చెరువు, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ములకల చెరువులోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించారు. రాజస్థాన్, జోలార్ జిల్లా, సూరానా గ్రామంలో సరస్వతి శిశు మందిర్ స్కూల్లో 3వ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల దళిత కులానికి చెందిన బాలుడు ఇంద్ర కుమార్ మెగ్వాల్ పాఠశాలలో అందరూ విద్యార్థులు తాగే మంచినీటి కుండలో నీరు తాగడాన్ని సహించని ఆ స్కూలు టీచర్ అమానుషంగా, అత్యంత కిరాతకంగా కొట్టి హింసించడం జరిగింది. ఆ దెబ్బలు అనంతరం ఆసుపత్రిలో బాలుడు 24 రోజులు మృత్యువుతో పోరాడి ఆగస్టు 14న మరణించాడు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో బంద్‌ను ప్రకటించారు. దీంతో ములకల చెరువులో బంద్‌ను విజయవంం చేశారన్నారు. ఉపాధ్యాయులు దళిత విద్యార్థిని నీరు తాగాడని చావుకు కారణమైన ఉపాధ్యాయున్ని శిక్షించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా బంద్ నిర్వహించారన్నారు. ఈ బంద్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు తోపు రమణ,చంద్ర, రమణ, ఎమ్మెస్ఎఫ్ నాయకులు కేశవ, శ్రీకాంత్, ఈశ్వర్, ఏపీ ఎస్‌యూఎఫ్ నాయకులు హర్ష, మాలిక్, గౌస్‌బాషా, షంషీర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీబాలుడి మృతికి నిరసన

పెద్దమండ్యం ఆగస్టు 23 ప్రభాతవార్త



టీచర్‌దాడిలో 9ఏళ్ళ ఎస్సీ బాలుడు మృతిచెందిన ఘటన రాజస్థాన్‌లో జరిగింది. అందుకు నిరసనగా మంగళ వారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెస్పీ నాయకులు బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపారు. బాలుడి మృతికి కారకుడైన టీచర్‌ను సస్పెండ్ చేయాలని విద్యార్థికి పరిహారం అందించి ఆదుకోవాలని నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేష్ వారిని అదుపులోకి తీసుకుని తిరిగివదిలేశారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీజరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో వెంకటప్ప, జయమ్మ, రాములమ్మ, వెంకటరమణ వెంకటేష్, ఛిన్నప్ప నాగేంద్ర, శివా తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పవన్‌కు వినతి

పెద్దమండ్యం ఆగస్టు 23 ప్రభాతవార్త



పెద్దమండ్యం కుషావతీనదీపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఇటీవల తిరుపతి సమావేశంలో మండల జనసేన నాయకులు శంకర, బీమయ్య, ప్రకాష్‌రెడ్డి, రెడ్డెప్ప, శంకరయ్య, గంగరాజులు జనసేన అధ్యక్ష్యులు పవన్‌కళ్యాణ్‌కు వినతి పత్రం అందించారు. కుషావతీనది కొద్దిపాటి వర్షం పడినా రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. గతంలో పడిన వర్షాలకు వాహనాలు కొట్టుకుపోయి ప్రాణాలు సైతం పోయా యన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని బ్రిడ్జి నిర్మాణం చేపట్ట డానికి కృషి చేయాలని కోరారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

బి.కొత్తకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ తదితర సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మంగళవారం బి.కొత్తకోటలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్ఎఫ్ నాయకులు, పలు కులసంఘాల ఆధ్వ ర్యంలో బి.కొత్తకోటలో బంద్ నిర్వహించి పాఠశాలలు మూయించారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి దుమ్ము చిన్న, నాయకులు భవాని వెంకటేష్, పలకరవి, చౌడప్ప, రమణ, గంగరాజు, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూపూడి ప్రభాకర్‌కు ఘన స్వాగతం

కడప కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (సామాజిక న్యాయం) జూపూడి ప్రభాకర్‌కు కడప విమానాశ్రమంలో జిల్లా అధికారులు, వైకాపా నాయకులు స్వాగతం పలికారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, సమాచారశాఖ డీఐ పీఆర్వో వేణు గోపాల్‌రెడ్డి, వైకాపా ఎస్సీ సెల్ ఛైర్మన్ గుండ్లపల్లి గరుడాద్రి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్, ఏపీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం గోన నాగరాజు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ డీసీవో సంతోషమ్మ, రెసిడెన్షియల్ స్కూల్, డీసీవో సంతోషమ్మ, రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ పీడీ రామచంద్రారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ సి.లక్ష్మీనారాయణ, స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సీహెచ్ వినోద్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

తంబళ్లపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి ప్రకాశం చిత్రపటానికి పూజలు నిర్వహించి స్వరాజ్యం కోసం ఆయన చేసిన పోరాట పటిమను స్మరించుకున్నారు. ఎంపీడీవో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆంగ్లేయులు తూటాలకు రొమ్ము చూపిన ధీరశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఈవో ఆర్డీ రాజశేఖర్ నాయక్, నందకుమార్, గంగిరెడ్డి, నాగరాజు, బాషా, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### మున్సిపల్ కమిషనర్ ప్రమీళ

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :



అంటువ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ప్రమీళ తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వర్షాకాలం వల్ల వాతావరణంలో ఏర్పడ్డ మార్పుల వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. శుద్దిచేసిన నీటిని తాగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటివద్దకు వచ్చే క్లాంపు వాహనాలకు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. దోమల నివారణకు కూడా పాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. శానిటేషన్ విషయంలో ప్రజలు ఫిర్యాదు చేస్తే తక్షణ నివారణకు చర్య లు తీసుకొంటామన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్‌లో ఉన్న టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్ల మెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, నాయకులు దొరస్వామినాయుడు, బాలుస్వామి, విజయమ్మ, నాదేండ్ల వరుణ్‌తేజ, నవీన్‌చౌదరి, దేవా, రమేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం క్షమాగుణం కలిగి ఉండాలి

### సైకాలజిస్టు వేంకటేశ్వర్‌రెడ్డి

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవం, క్షమా గుణం ఉండి ప్రేమతో పలకరించాలని సైకాలజిస్టు వేంకటేశ్వర్‌రెడ్డి తదెలిపారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలను సైకాలజిస్టు సందర్శించారు. ఈ సందర్భంగా వెలుగుస్కూల్ యాజమాన్యం, పిల్లలు ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అసూయ,పగ ప్రతీకారాలు ఉండడం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఈ లక్షణాలను మనలో నుంచి తీసివేసి ప్రేమ, క్షమాగుణం అలవర్చుకోవాలన్నారు. పిల్లలకు వెలుగు స్కూల్ యాజమాన్యం అంది స్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, బ్రహ్మానందరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

మదనపల్లెక్రైం, ఆగస్టు 23 ప్రభాతవార్త :

పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 11మందిని అరెస్టు చేశారు. వారి వద్దనుంచి రూ.12,530లు నగదు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ చంద్రశేఖర్‌ల కథనం మేరకు వివరాలిలావున్నాయి. స్థానిక బెంగుళూరు రోడ్డులోని చీకలుబైలులో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 11మంది పేకాటరాయుళ్ళు, వారి వద్ద నుంచి నగదు స్వాధీనంచేసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాషం పంతులు జయంతి

వాల్మీకిపురం,ఆగస్టు 23 :ప్రభాతవార్త

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాషం పంతులు జయంతిని వాల్మీకిపురం పివిసి హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠ శాల ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు వెంకటరత్నం విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడుతూ న్యాయవాది వృత్తిని వదలి, గాంధిజీ పిలుపు మేరకు 1921 లో జాతీయ ఉద్యమంలోకి ప్రవేశించారు. 1928 సంవత్సరంలో మద్రాసు లో జరిగిన ఉద్యమంలో పోలీసుల గుండెలను చూపుతూ ధైర్యం వుంటే కాల్చండని రొమ్ము చూపించారు. ఈ సంఘటనలో ఆయన మృతి చెందారు. ఈ కార్యక్రమం లో జెవివి అధ్యక్షులు ప్రభు చరణ్, ఉపాధ్యాయ బృందం మాండవ్య, నాగరాజ, పురుషోత్తం, చెంగయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర, రసూల్, బాలాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి,ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల దౌర్జన్యాలు నశించాలి

వాల్మీకిపురం,ఆగస్టు 23:ప్రభాతవార్త

బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీలపై దౌర్జన్యాలు నశించాలని వాల్మీకిపురం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. స్థానిక గాంధి బస్టాండు వద్ద రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆగడాలను ఆపాలని నిరసన చేశారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గాంధిపేట రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019లో ఏర్పడిన వైఎస్ఆర్ ప్రభుత్వం నాయకులు ఎక్కడ చూసిన దౌర్జన్యాలకు పాల్పడుతున్నారిని విమర్శించారు. దళితులు,మైనార్టీల వద్ద బలవంతంగా భూములు లాక్కోవడం,దాడులు చేస్తున్నారు.రాష్ట్రంలో జీవనం చేయాలంటే భయం కుప్పట్లో గడపాల్సి వస్తుంది.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎక్కడ చూసిన దాడులకు పాల్పడుతున్నారు.ఈ ఆరాచక పాలనకు ప్రజలే బుద్ది చెప్పాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘం కన్వీనర్ వలిగట్ల వెంకట్ర మణ, రాజంపేట కార్యదర్శి రాజేంద్రాచారి,మండల పార్టీ అధ్యక్షులు గుర్రం మల్లికార్జున్ రెడ్డి,ఉపాధ్యక్షులు బొక్కసం రామకృష్ణ,మండల మైనార్టీ నాయకులు చాను, సయ్యద్ భాష,మాలిక్ బ్రదర్స్, కెకె,పివి నారాయణ, కోసూరి చంద్ర మౌళి, రమేష్, ఆటో సయ్యద్ బాష, సిద్దప్ప, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ

కురబలకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా మండలంలోని అంగళ్ళు వద్ద ఉన్న గోల్డన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో భారత్ ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో నిరుద్యోగుల యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. పట్టణ, గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైంట్ ఆఫీస్ అసోసియేట్, ఫిట్టర్, మెకానికల్ అసెంబ్లీ కోర్సులతో పాటు ఏసి యూపిఎస్‌టెక్నిషియన్, స్పోకన్ ఇంగ్లీష్, పర్సనల్ డెవలెప్‌మెంటుస్కిల్స్‌పై శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. శిక్షణ సమయంలో నిరుద్యోగ యువకులకు వసతి భోజనం, యూనిఫామ్, ఉచితంగా వెలకమ్‌కిట్ అందజేస్తారని కళాశాల యాజమాన్యం తెలిపింది.

## రక్తదానం మహా ప్రాణదానం: డిఎస్‌పి

కురబలకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :



ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని మదనపల్లె డిఎస్‌పి రవి మనోహరాచారి అన్నారు. మిట్స్ కళాశాలలో మంగళవారం మిట్స్, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఎస్‌పి మాట్లాడుతూ శరీరంలో ఏ అవయవం పని చేయాలన్నా సక్రమంగా వాటికి తగినంత శక్తి అవసరం వీటితో పాటు ఆయా అవయవాల పనితీరుపై ప్రభావం చూపేదే రక్తమన్నారు. శరీరంలోనే ఎన్నో అవయవాలకు, కణాలకు ఆక్సిజన్ను, శక్తిని, ఉష్ణోగ్రత్త హెచ్చుతగ్గుల్లో కూడా రక్తం పని చేస్తుం దన్నారు. రకరకాల ఇన్‌ఫెక్షన్‌ల నుంచి రక్షించడమే కాకుండా విషపదార్థాలను బయటకు పంపివేస్తుందని తెలిపారు. రక్తదానం మహా ప్రాణదానం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ యువత ఏడాదికి నాలుగు సార్లు రక్తదానం చేయ వచ్చునని తెలిపారు. శిబిరంలో 150మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## బైసాని చంద్రశేఖర్‌రెడ్డికి ఘన సన్మానం

కురబలకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :



కురబలకోట మండల ప్రత్యేక ఆహ్వా నితులుగా, వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్య దర్శి బైసాని చంద్రశేఖర్‌రెడ్డిని నియ మిస్తూ ఉత్తర్వులు అందాయి. ఈయన ప్రభుత్వ సమావేశాలు, కార్యక్రమాల్లో మండల ప్రత్యే క ఆహ్వానితులుగా హాజ రవుతారని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో బైసాని చంద్రశేఖర్‌రెడ్డిని మండల సిబ్బంది వెలుగు సిబ్బంది, మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు సన్మా నించారు. ఎంపిపి దస్తగిరి సాబ్, ఎంపిటిసి ఆనందరెడ్డి, ఎంపిడిఓ దిలీప్ కుమార్, మార్కెట్‌కమిటి ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, సర్పంచ్‌లు ఆయనను అభినందించారు.

## రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారిణి

కలికిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త :



మండలంలోని పల్లవోలు, అద్దెవారి పల్లె రైతుబరోసా కేంద్రాలను అన్న మయ్య జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైతు బరోసా కేంద్రాల పరిధిలో రైతులు పండించిన పంటలను రైతులు పండించే సాగు పద్ధతులను ఆమె పరిశీలించారు. అనంతరం ఈ పంట నమోదుపై కలిగే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటలు పండించిన రైతులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు పంటలు సాగు చేసే పద్ధతులపైన, అదే విధంగా ఈ పంట నమోదులో రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్న తీరుపట్ల జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సంతృప్తి వ్యక్తం చేసి మమతారెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటమోహన్, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త

మండలంలోని పందిళ్లపల్లె గ్రామంలోని భూమి సమస్యపై తహసీల్దారు వద్ద విచారణ జరుగుతుండగా అదే గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి అనే వ్యక్తి కొమ్మెర గంగాధరపై పలుమార్లు చేయి చేసుకున్నాడని ఈ మేరకు కొమ్మెర గంగాధర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వినోద్‌కుమార్ తెలిపారు.

## మల్లయ్యకొండలో శరవేగంగా ట్యాంక్ నిర్మాణం

తంబళ్లపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండలో భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.93లక్షలతో జరుగుతున్న తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఏఈ అశోక్ తెలిపారు. మల్లయ్య కొండకు డబుల్ రోడ్డు నిర్మాణం జరిగి వాహానాల రాకపోకలు పెరగడంతో అనునిత్యం వందలాది మంది భక్తులు కొండకు వచ్చి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు.

## షట్టర్ తొలగించి దుకాణంలో చోరీ

మదనపల్లెక్రైం, ఆగస్టు 23 ప్రభాతవార్త :



పట్టణంలోని సోమవారం రాత్రి ఓ దుకాణంలో షట్టర్‌ను తొలగించి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన జరిగింది. ఒకటవ పట్టణ సిఐ ఈదుర్‌బాష కథనం మేరకు వివరాలిలా వున్నాయి. స్థానిక కదిరిరోడ్డులోని మసీదు కాంప్లెక్స్ రూములో దినేష్ ఓ పెయింట్స్ అండ్ హార్డ్‌వేర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం షెటర్‌ను తొలగించి అందులోని రూ.2లక్షలు నగదు చోరీకి గురైనట్లు గమనించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్ఐ లోకేష్, వేలిముద్ర నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆధారాలను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## క్రికెట్ నిర్వాహకులకు సర్పంచ్ ప్రసంశలు జల్లు

### విజేతలకు బహుమతులు పంపిణి

కలికిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త :



కలికిరి-సోమల రోడ్డు మార్గంలో గత 20రోజులుగా స్పార్టెండ్ వారియర్స్ నిర్వాహకులైన నీరజరెడ్డి, నవతేజ్‌రెడ్డిల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు జరిగింది. ఈ టోర్నమెంటులో సుమారు 18జట్లు నిత్యం తలబడడం జరిగింది. మంగళవారం కలికిరి స్పార్టెండ్ వారియర్స్ జట్టు, మదనపల్లె జట్ల మధ్య ఈ టోర్నమెంటు జరగగా మదనపల్లె జట్టుపై కలికిరి స్పార్టెన్ వారియర్స్ జట్టు విజయం సాధించారు. మంగళవారం చివరిరోజు కావడంతో స్థానిక సర్పంచ్ ఆర్.ప్రతాప్ కుమార్‌రెడ్డి హాజరై నిర్వాహకులైన నీరజరెడ్డి, నవతేజ్‌రెడ్డిలను అభినందించి విజయం సాధించిన విజేతలకు రూ.70వేల నగదు అందజేశారు. కలికిరి మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని యువకులను క్రికెట్‌లో ప్రోత్సహించేలా టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువకులకు భవిష్యత్తులో విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారియర్స్‌టోర్నమెంటు నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పనుల వేగవంతంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీలకం

### – డీఎల్‌డీవో లక్ష్మీపతి

తంబళ్లపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త



మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనుల్లో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి సూచించారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె, పరసతోపు సచివాలయాలను తనిఖీ నిర్వహించి ఉద్యోగులు హాజరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ, అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల నిర్మాణంపై దృష్టి సారించాలని అదే విధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు సౌకర్యంపై నిఘా పెంచాలన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మంజూరు చేయించిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి ఆయన ఆశయ సాధనకు అధికారులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అనంతరం మండలంలో జరుగుతున్న జగనన్న కాలనీల నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ సుజాతను అడిగి తెలుసుకొని ఇంకా పూర్తి కాని పక్కా ఇల్లు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు కళావతి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, డీటీ హరిప్రసాద్, ఈవోఆర్డీ రాజశేఖర్ నాయక్, ఏఈ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## దళిత బాలుని హత్యకు కారణమైన వారిని శిక్షించాలి

### – ఎంఎస్‌పీ నాయకులు వేట మల్లికార్జున

తంబళ్లపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

రాజస్థాన్‌లో దళిత బాలుడు ఇంద్రకుమార్ మెగ్వల్ కులతత్వానికి బలి కావడానికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని ఎంఎస్‌పీ తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్‌ఛార్జి వేట మల్లికారఘ్జున, మండల ఇన్‌ఛార్జి భాస్కర్‌లు డిమాండ్ చేశారు. ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన బంద్ ఆదేశాల మేరకు మంగళవారం ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు జరిగిన దుర్ఘటనపై అవగాహన కల్పించారు. నేటి ఆధునిక సమాజంలో దళితులపై జరుగుతున్న కృత్యాలపై రాజకీయ పార్టీలు ఖండించాలని తెలిపారు. అనంతరం తమ సమస్యల వినతిపత్రాన్ని హెడ్మాస్టర్ ఆంజనేయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు గంగాధర, వెంకటరమణ, ప్రసాద్, మారప్ప దళిత నాయకులు పాల్గొన్నారు.పొందుతున్నారు. ఈ విషయమై భక్తులకు స్నానాలకు, తాగునీటికి, నీటి ఎద్దడి గమనించిన ఎమ్మెల్యే వెంటనే ట్యాంకు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆయన ఆదేశించిన నాటి నుంచే ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సారథ్యంలో ఏఈ అశోక్, మెకానిక్ మాధవరెడ్డి రేయింబవళ్లు కృషి చేసి వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కావడానికి కృషి చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం వేగవంతంపై ఎమ్మెల్యేతో పాటు మల్లయ్య కొండ కిట్టతో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిలువునా ఎండుతున్న ఖరీఫ్ వేరుశనగ

తంబళ్లపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త



తంబళ్లపల్లె మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ వేరుశనగ పంట వర్షం లేక నిలువునా ఎండిపోతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ పంట అర కొర విత్తిన ఈ పంటకు సకాలంలో వర్షం లేక వాడు ముఖం పట్టాయి. అధికారుల లెక్కల ప్రకారం సుమారు 4500 హెక్టార్లలో పంట సాగు జరిగింది. ఇందులో అధిక శాతం వేరుశనగ పంట కావడం ఇక ప్రత్యామ్నాయ పంటలైన కందులు, మొక్కజొన్నలు పంటల సాగు పేరుకు మాత్రమే. మండలంలో అక్కడక్కడ వేసిన వేరుజశనగ పంట వేయడానికి రైతులు అందిన కాడికి అప్పులు చేసి పంట వేశారు. కోసువారిపల్లి, బాలిరెడ్డిగారిపల్లె, గోపిదిన్నె, జుంజురపెంట, ఆర్ఎన్.తాండా, రేణిమాకులపల్లి, కుక్కరాజుపల్లె పంచాయతీల్లో ఓ మోస్తరుగా వేరుశనగ పంట రైతులు వేశారు. ఇక వారం పది రోజుల్లో వర్షం రాకపోతే వేసిన అరకొర వేరుశనగ పంట నేలపాలు కాక తప్పదు.

## ఎస్ఎన్ఐసీ క్యాంప్‌నకు ఎన్నికైన వినిత

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త



కడప నగరంలోని శ్రీహరి కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ వినీత ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్ఎన్ఐసీలో ఎన్నికైనట్లు శ్రీహరి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ సీటీవో అనంతరెడ్డి తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ, దేహదారుఢ్యం మనసుకు ఉల్లాసం కలిగించే ఎన్‌సీసీలో తప్పక చేరి భవిష్యత్తులో దేశసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎన్‌సీసీలో సి సర్టిఫికెట్ పొందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో క్యాటగిరికి సంబంధించిన మార్కులు కూడా ఉపయోగ పడతాయన్నారు. జరిగిన క్యాంప్‌నకు ఎన్‌సీసీకి సంబంధించిన ఎస్ఎన్ఐసీ జులై 24 నుంచి ఆగస్టు 16 వరకు జరిగింది. ఎస్ఎన్ఐసీ క్యాంపస్‌కు ఎన్నికైన విద్యార్థిని వినీతను అభినందించి మరింత ముందుకు కొనసాగాలని కరస్పాం డెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, ఏపీసీ సీటీవో అనంతరెడ్డిలు అభినందించారు.

## రమణ మహర్షి పాఠశాలలో ఆడిట్..

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఎస్ఎస్ఏ 2021-22 సంవత్సరానికి సంబంధించి స్కూలు గ్రాంట్, స్కూల్ కాంప్లెక్స్ గ్రాంట్‌కు ప్రొద్దుటూరులోని శ్రీరమణ మహర్షి ఉన్నత పాఠశాలలలో ప్రొద్దుటూరు డివిజన్‌కు సంబంధించిన పాఠశాలలకు ఆడిట్‌ను జీసీ రెడ్డి మరియు అసోసి యేషన్ ద్వారా మంగళవారం నిర్వహించడం జరిగిందన్నారు. ఆడిట్‌లో సీఏ వి.సిద్దారెడ్డి మరియు బృందం పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

జమ్మలమడుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త



రాజస్థాన్‌లో 3వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థి కుల దురహంకార హత్యను నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌లో భాగంగా మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళితుల జీవితాలు ఏమాత్రం బాగుపడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాజస్థాన్ సంఘటనపై ప్రధాన మంత్రి స్పందించాలని బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం మరియు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సింగరయ్య, సమతా దళిత్ యునైటెడ్ కమిటీ అధ్యక్షుడు సైమన్, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, జిల్లా నాయకులు నరసింహులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్ర కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ రామిగాళ్ల శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ప్రసాద్, మాల మహానాడు రాయలసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నతోట జయచంద్ర, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఏఐటీయూసీ నాయకులు లోకేష్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప, సుబ్బరాయుడు, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు యువరాజు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులఉ దస్తగిరి, బ్రహ్మం, నాగరాజు, పుల్లన్న, నాగన్న, ఓబులేసు, వెంకట సుబ్బయ్య, సుబ్బరాయుడు, సుదర్శన్, నాగేంద్ర, మారన్న, బాలస్వామి, నారాయణ, ఓబన్న, కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు దాసు, మానవతా వాదన సంఘం అధ్యక్షులు సంతోష్, విజయ్‌కుమార్, ఆటో యూనియన్ నాయకులు ప్రహ్లాద, బాషా, విజయ్, శివ, మారి, ఖాదర్, భాస్కర్, నూర్‌బాషా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో బంద్ విజయవంతం : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త




రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ జమ్మలమడుగు పట్టణంలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు చైతన్య, పవన్‌లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాల్లో విద్యార్థుల స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై అవలంబిస్తున్న విద్యా విధానాలపై పూటకో జీవోను తీసుకొస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించడం జరుగుతోందని మండిపడ్డారు. విద్యార్తులకు ఇచ్చే సంక్షేమ పథకాలు విద్యార్థులందరికీ అందించాలని జీవో 77 ను రద్దు చేస్తూ పీజీ చదువుతున్న విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేసి 25వేల ఉపాధ్యా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కిశోర్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## శ్రీఅభయ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిభ

జమ్మలమడుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త



అంబవరం పంచాయతీ పరిధిలోని కొత్తగుంటపల్లెలో మంగళవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జమ్మల మడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ఎస్టీ సెల్ కార్యదర్శి హనుమంతు నాయక్, రాజా నాయకుడు, కరెంటు పీరానాయక్, గురుస్వామి, ఆంజనేయులు, కొండయ్య, శ్రీను, రాజశేఖర్, కొత్తగుంటపల్లె గ్రామ ప్రజలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త



విద్యా రంగ సమస్యలు పరిష్క రించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ కడప నగరంలో విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబులు తెలిపారు. బంద్‌లో భాగంగా కడప నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను వారు మూసివేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ఇచ్చి బంద్‌లో పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పోలీసు బలగాలను పెట్టి అడ్డుకొని విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం ఇక్కడే ఉందన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన కొనసాగించాలని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్‌కుమార్, బుక్కె సురేష్ నాయక్, నగర నాయకులు పండు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సుబ్బరాయుడు శివ, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకులు మృతి పార్టీకి తీరనిలోటు

కలికిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రోడ్డుప్రమాదంలో చంద్రగిరి మండల తెలుగుయువత అధ్యక్షులు భాను ప్రకాష్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి భాస్కర్‌లు మృతి చెందడం జరిగింది. వారి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని రాజంపేట పార్లమెంటు హై టిడిపి అధ్యక్షులు కౌషిక్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి అవినాష్‌రెడ్డిలు పేర్కొన్నారు. వారి మృతిపట్ల వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

**కురబలకోట :**

చిలకలూరిపేట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు టిడిపి నాయకులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో చంద్రగిరి మండల తెలుగుయువత అధ్యక్షులు భానుప్రకాష్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి భాస్కర్‌లు మృతి చెందడం జరిగింది. వారి మృతి పార్టీకి తీరని లోటు అని రాజంపేట పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. మృతిపట్ల వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన

చిన్నమండెం, ఆగస్టు 23ప్రభాతవార్త:



మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ బెల్లంవాండ్లపల్లిలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ కడప వారి చేప లేగదూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పాడి రైతులు తమ లేగదూడలను ప్రదర్శనకు తీసుకొచ్చారు. అక్కడ దూడలను పరిశీలించి బహుమతులు అందజేశారు. అలాగే పది ఆవులకు మందులు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. రైతులకు, ఆవుల పోషణపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిహెచ్‌వో, ఈవోడిఎల్ డిఏ కడప రమేష్; డిడిఏశ్రీచ్ రాయచోటి శ్రీణివాసులు నాయుడు, ఏడి శ్రీధర్, విఏఎస్‌లు డి. గణేష్, చిరంజీవి, శివ రామరెడ్డి, కడప కృషి విజ్ఞాన కేంద్రం నుండి లావణ్య, పశు సంవర్ధక శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బ్లాక్ స్పాట్ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

చిన్నమండెం, ఆగస్టు 23ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు చిన్నమండెం ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది మండల పరిధిలోని రాయచోటి, మదనపల్లె ప్రధాన రహదారిలో బ్లాక్ స్పాట్ ప్రదేశములు, తూర్పుపల్లి క్రాస్, మల్లూరు క్రాస్, దేవపట్ల క్రాస్, దేవాలయం పేట చెక్‌పోస్ట్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్టాపర్స్, రేడియం స్టికర్స్, ఏర్పాట్లు చేసి వాహనముల వేగం తగ్గించి యాక్సిడెంట్స్ జరగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ప్రమాదాలు జరగవని పోలీసు వారు తెలిపారు.

## వెంకటరాజంపేటలో ఘనంగా శ్రీవారి కళ్యాణం

రాజంపేట అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరాజంపేట గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. నూతనంగా రూపొం దించిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కళ్యాణోత్సవం సందర్భంగా పెద్దఎత్తున బాణాసంచ కాల్చారు.కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేకపూజలు జరిగాయి.

## గాలివీడులో ఘనంగా టంగుటూరి జయంతి

గాలివీడు, ఆగస్టు 23ప్రభాతవార్త:



స్థానిక ఎండివో కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపిడివో శేఖర్ నాయక్, కార్యాలయం ఏవో జాబీర్ అహమ్మద్, జూనియర్ సహాయకులు నాగరాజనాయక్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో, ప్రత్యేకాంధ్ర ప్రదేశ్ ఏర్పడడంలో ప్రకాశం పంతులు కృషి, ప్రకాశం బ్యారేజి నిర్మాణంతో పాటు ముఖ్యమంత్రిగా టంగుటూరి రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు మరింత సేవ చేస్తా

### ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ ఛైర్మన్

ఓబులవారిపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విక్టర్ ప్రసాద్‌కు నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం జగన్‌కు థ్యాంక్యూ సీఎం సార్ అని సమతా సైనిక్‌దళ్ నాయకులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. దళితుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా సహకరిస్తున్నారని అలాగే దళితులకు అందాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరు చేయించి దళితులలో ఉన్న అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా సంబంధిత దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు ఒక అడుగు ముందుకేసి దళితుల సమస్యలు పరిష్కరించి దళితులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సమతా సైనిక్‌దళ్ నాయకులు చౌడవరం సుబ్బనరసయ్య, ఉపాధ్యక్షులు చెంగయ్యలు కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనికల్ దళ్ నాయకులు డా. పెంచలయ్య, రైల్వేకోడూరు నియోజకవర్గ నాయకులు డా.దాసరి సుబ్రమణ్యం, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 500 మందికి దుప్పట్ల పంపిణీ

### – పుష్పం డజ మహర్షి ఆశ్రమానికి లక్ష రూపాయల విరాళం

చక్రాయపేట, ఆగస్టు 23ప్రభాతవార్త:



వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలంలోని ఆంజనేయపురంలో సోమవారం రాయవరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ గ్రామంలోని రాయవరం సోమయ్య కుమారుడు రాయవరం కృష్ణ సతీమణి డాక్టర్ లక్ష్మి అమెరికా నుండిఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మందికి దాదాపు 150,000 విలువ గల దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే శ్రీ దివ్య జ్ఞాన నందగిరి పీఠాధిపతుల ఏ ప్రవచనాలు పలువురికి అలరించే విధంగా తెలియజేశారు. అనంతరం పుష్పంద మహర్షి ఆశ్రమానికి లక్ష రూపాయలు పేదలకు అందజేయమని విరాళంగా అందజేశారు. ఆ గ్రామంలోని అనంతపురం తిమ్మారెడ్డిగారి పల్లి, ఇసుక చింతలపల్లి, ఆవలవాండ్ల పల్లి, ఉప్పలవాండ్లపల్లి, నాగిరెడ్డి పల్లి, యడ్లవాండ్ల పల్లి నుంచి విచ్చేసిన గ్రామ ప్రజలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ ప్రముఖులు బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, కొయ్యగుర్రం వెంకటచంద్రమోహన్, దండే శ్రీనివాసులు, బొమ్మిశెట్టి వెంకటరమణ, ఫోరముళ్ళ సుబ్బరాయుడు, దొక్కా శ్రీనివాసులు, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, వారి సతీమణి ఉమామహేశ్వరి, శ్రీ వెంకటేశ్వర, వీరభద్ర దేవస్థానం మాజీ ఛైర్మెన్ కరాణి శ్రీనివాసులు, ఆపాస్ సంఘ నాయకుడు రామాంజనేయ ప్రసాద్, సోమయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యక్షురాలు గీతాదేవికి డాక్టరేట్ ప్రదానం

ఒంటిమిట్టఆగస్టు23ప్రబాతవార్త:



మండల ఉపాధ్యక్షురాలు, కొత్తమాదవరం గ్రామ నివాసి ఆయన గీతాదేవికి నెల్లురులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.టూరిజం మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టర్ పి.సుజాత మార్గదర్శనంలో వర్క్ లైఫ్ బ్యాలన్స్ ఆఫ్‌టూర్ అండ్ ట్రావెల్ ఏజన్సీ ఎంప్లాయిస్ అనే అంశంపై పరిశోదనాత్మక గ్రందాన్ని బోగా గీతాదేవి సమర్పించారు.దీంతో డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయపరీక్షల నియంత్రణాదికారి డాక్టర్ ఆర .ప్రభాకర్ తెలిపారు. డాక్టరేట్ పొందిన గీతాదేవినివిశ్వవిద్యాలయ ఆద్యాపకులు సిబ్బంది సహచర విద్యార్థులు అభినందించారు. గీతాదేవి ఒంటిమిట్ట మండల ఉపాధ్యాక్షురాలు వున్నారు. గీతాదేవికి డాక్టరేట్ రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆదిచెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధే ధ్యేయం

### రూ.98 లక్షల వ్యయంతో చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి పనులు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ ఛైర్మెన్

బద్వేలు అర్బన్, ఆగష్టు 23 ప్రభాతవార్త :



కోరిన కోర్కెలు తీర్చే శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధే ధ్యేయంగా ఆలయాన్ని సుందరీకరణ చేసేందుకు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. మంగళవారం సాయంత్రం ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయంలో జరుగుతున్న పనులను మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షించారు. ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్‌గా వాకమళ్ళ రంగారెడ్డిని నియమించడం జరిగింది. అయితే ఆలయంలో సరైన వసతులు లేకపోవడంతో ఆలయ ప్రాంగణంలో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక వసతులు ఉండాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సహకారంతో రూ.98 లక్షలు ప్రభుత్వ నిధులు ఆలయ అభివృద్ధికి మంజూరు చేసి ఆలయంపైన స్లాబ్, ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ, బండపరుపు, ఆలయం చుట్టూ స్వామివారి స్థలానికి పూర్తిస్థాయిలో ప్రహరీ గోడతో పాటు అనేక రకాల మరమ్మత్తులతో పాటు ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచే విధంగా పనులను ప్రారంభించారు. ఇటీవల కాలంలో చెన్నంపల్లెలో వెలసిన శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలందరు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఆలయాన్ని అభివృద్ధిచేసే విధంగా కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ రామమోహన్, దిరసవంచ చంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భారత అణుశక్తి ఐకానిక్ వారోత్సవాలు

పులివెందుల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :



యూసీఐఎల్, జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో భారత అణుశక్తి ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో క్లీన్ టెక్నాలజీ మీద, డాక్టర్ టి.సునీల్‌కుమార్ మోడలింగ్ అండ్ సిమ్యులేషన్ ఆఫ్ మల్టీ ఫిజిక్స్ అనే అంశంపై జేఎన్‌టీయూ విద్యార్థులకు, యూసీఐఎల్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజరు యం.యస్.రావు, డిప్యూటి జనరల్ మేనేజరు సుమన్ సర్కార్, డాక్టర్ శేఖర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి

బద్వేలు అర్బన్, ఆగష్టు 23 ప్రభాతవార్త :



కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రిషికేశవ అన్నారు. మంగళవారం టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నెల్లూరు రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి దళితులకు ప్రభుత్వం కల్పించిన హక్కులను కాలరాస్తూ దళితులపై అగ్రవర్ణాల దాడులు, ఆకృత్యాలు ఎక్కువవుతున్నాయంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని ముసులూరు దళితవాడకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ చాపలి చెరువుకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము చెల్లించి చాపలి చెరువులో చేపల పెంపకాన్ని చేపట్టవద్దని, అయితే ఇలా చేపలు అమ్ముకునే సమయం వచ్చేసరికి స్థానిక వైసీపీ నాయకులు చెరువును ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. దీంతో మనస్తాపానికి గురైన కరుణాకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కరుణాకర్ మృతితో వారి కుటుంబం వీధిన పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళితులపై అగ్రవర్ణాల దౌర్జన్యాలను అడ్డుకునేందుకు చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బండి ఓబులేసు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్తాటి దానం, టీడీపీ సీనియర్ నాయకులు సమ్మెట ఐజయ్య, మోషే, రాయప్ప, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు

గాలివీడు, ఆగస్టు 23ప్రభాతవార్త:



ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డ ఘటన మండలంలోని గోరాన్ చెరువు బస్టాప్ దగ్గర జరిగింది. మంగళవారం గోరాన్ చెరువు నుంచి గాలివీడుకు బయల్దేరిన ఆటో కొద్ది నిమిషాల్లోనే రాయచోటి నుంచి గాలివీడు వెళ్తున్న ఆర్టీసి బస్సు ఆటో ముంగిట ఒక్కసారిగా ఆగిపోవడంతో ఆటో అదుపు తప్పడం జరిగిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో బిసి కులానికి చెందిన నారాయణమ్మ మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాలివీడు పోలీసులు తెలిపారు.

## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

రాయచోటి, ఆగస్టు 23ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా మాసాపేట శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయివిద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా, గురువుగా, పత్రికా సంపాదికుడిగా, రాజకీయ నాయకుడిగా, ప్రతి సందర్భంలో నమ్మిన సిద్ధాంతానికి నిలబడిన ప్రకాశంలోని పట్టుదల, నిర్భీతి, నిష్కలంక వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఉజ్వల దేశభక్తి, నిరూపమాన త్యాగగుణం, అలుపెరగని కార్యదీక్ష, ప్రకాశం పంతులను మహోన్నతునిగా మలిచాయని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు దరఖాస్తులు

దువ్వూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మండల పరిధిలో 3 గ్రామ వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. దువ్వూరు, ఎర్రబెల్ల, నీలాపురంలో ఖాళీలున్నాయని వీటిని 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొని 29న ఇంటర్వ్యూలు జరిపి సెప్టెంబరు 2న నియామక పత్రాలు అందిస్తామన్నారు. అర్హతలు గల వారు సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం పంటలను ఈక్రాప్‌లో నమోదు చేయాలి

వేంపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :



ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను ఈక్రాప్‌లో తప్పకుండా నమోదు చేయాలని అడిషనల్ డీపీఎం వసంతకుమారి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆమె సమీక్షించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించే ప్రతి రైతుని ఈక్రాప్ బుకింగ్‌లో ప్రకృతి వ్యవసాయ రైతుగా నమోదు చేయించాలని ఆమె సూచించారు. ఈ ఖరీఫ్‌లో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించడానికి కావల్సిన అన్ని రకాల కషాయాలు, ద్రావణాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో వేంపల్లె మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

వేంపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యార్థుల పాలిట సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శకుని మామలా, కంస మామలా తయారయ్యారన్నారు. శాటిలైట్, ఫౌండేషన్, ఫౌండేషన్‌ప్లస్, ప్రీ హైస్కూళ్లు, హైస్కూళ్లు, ఇలా పలు విధాలుగా పాఠశాల విద్య చీలికలుగా మారిందన్నారు. స్కూళ్లు తెరిచి 50రోజులవుతున్నా ఇప్పటికీ అనేక స్కూళ్లకు యూనిఫామ్‌లు, పుస్తకాల కిట్లు అందలేదన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్‌ఐటీలలో అడ్మిషన్ల కోసం ఇప్పటికీ నోటిఫికేషన్ జారీ చేయకపోవడం గర్హనీయమని తులసిరెడ్డి మండిపడ్డారు.

## ఆంధ్రకేసరికి ఘననివాళి

నందలూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త



నందలూరు మండలం ఎంపిపి కార్యాలయం నందు స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్రకేసరిగా పేరుగాంచిన ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఓ భవనం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్, ధనుంజయ్యనాయుడు, కుమ్మరపల్లె ప్రసాద్, ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా భూములను కాపాడండి

పెనగలూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త



మా భూములను కాపాడాలని టిడిపి నాయకులు మంగళవారం తహశిల్దారు శ్రీధర్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. మండలంలో నారాయణనెల్లూరుకు చెందిన రామసుబ్బయ్యకు సంబంధించిన భూమిని వైసిపి నాయకులు తమకు దక్కకుండా ఆపుతున్నారని అలాగే పూర్తిస్థాయిలో కొంతమంది వైసిపి నాయకులతో ఇబ్బంది పడుతున్నామని, రికార్డులను పరిశీలించి రామసుబ్బయ్యకు న్యాయం చేయాలని టిడిపి నాయకులు తహశిల్దారుకు విన్నవించారు. స్పందించిన తహశిల్దారు ఇదే సర్వేనంబరుకు సంబంధించి కోర్టుకు కూడ వెళ్లారు కదా అయినా పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని టిడిపి నాయకులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి నారాయణరెడ్డి, టిడిపి యువ నాయకులు జి.రెడ్డయ్యరెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పిచ్చయ్య, పేరంవారిపల్లె శివయ్యనాయుడు, మాజీ కోఆప్షన్ మెంబర్ షామీర్, రాంప్రసాద్, బాబునాయుడు, నియోజకవర్గ ఎస్‌సిసెల్ల అధ్యక్షులు వై.సురేష్. డాక్టర్ కళాచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పాఠశాలకు పంపండి

### ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాం

పెనగలూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త



విద్యార్థులకు పాఠశాలకు పంపిస్తే మంచి ప్రయోజకులుగా చేస్తామని కట్టావారిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కట్టావారిపల్లె పంచాయతిలో మల్లాలమ్మదిన్నెకు చెందిన ఎస్‌టి కాలని విద్యార్థులు బడి మానివేయడంతో ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఉపాధ్యాయులు రఫీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సందీప్‌తో పాటు తల్లిదండ్రులకు పలు సూచనలు సలహాలిచ్చి బడిమానిన 12 మంది విద్యార్థులను పాఠశాలకు వచ్చి చదువుకొనేవిధంగా ప్రోత్సహించి ప్రభుత్వం ద్వారా వచ్చే సదుపాయాలన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి ఎట్టకేలకు సోమవారం, మంగళవారం ప్రధానోపాధ్యాయులు చొరవతో విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు కృషితో కట్టావారిపల్లె సర్పంచ్‌తో పాటు నాయకులు శివయ్యనాయుడు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రైల్వేకోడూరు పట్టణంలో భారీ వర్షం

రైల్వేకోడూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం ఉన్నపళంగా భారీ వర్షం పడింది. ఈ సందర్భంగా పాదచారులు నడిచేందుకు కూడ వీలులేకుండా ఎక్కడి వాహనాలు అక్కడే నిలబడిపోయాయి. ఇంత భారీ వర్షానికి వాహనదారులు, పాదచారులు నిలబడిన స్థలంలోనే ఉండిపోయారు. ముఖ్యంగా ప్రధాన రహదారిపై వర్షపునీరు మోకాటి లోతుకు పైగా ప్రవహించడంతో వాహనదారులు, పాదచారులు పలురకాల ఇక్కట్లకు గురయ్యారు. అదే సమయంలో విద్యుత్తు లేకపోవడంతో పలువురు పలురకాల ఇక్కట్లకు గురయ్యారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై సిబ్బందికి శిక్షణ

### – మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ శ్రీనాథ్ రెడ్డి

రామాపురం, ఆగస్టు 23ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులను వాటిని అధిక రేటుకు విక్రయించే విధానాన్ని అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ శ్రీనాథ్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రమైన రామాపురంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ 2021లో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు శెనగలును పంపించామని పండించిన దానిలో రసాయన తనిఖీ ల్యాబ్ టెస్టింగ్‌లో 100కి 100 శాతం ఉత్తీర్ణతను సాధించిందని, కావున ప్రస్తుతం మనకు పేరు ప్రఖ్యాతలు గాంచిన దేవస్థానాల నుండి మరింత డిమాండ్ పెరిగినదన్నారు. ఉత్పత్తులు ఇచ్చే రైతులకు పి.జి.ఎస్ నుండి స్కోప్ సర్టిఫికెట్ మొదలు 3 సంవత్సరాలలోపు ఆ రైతు నాణ్యతా ప్రమాణంలో మంచి ఫలితాలు ఇస్తే వారికి ఆర్‌వైఎస్ఎస్ నుండి ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ రైతుకు ఉండవలసిన అర్హతలు, సిబ్బంది తీసుకో వలసిన జాగ్రత్తల పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది, ఎంటిలు, పిఆర్పీ, ఎల్1, ఎల్2, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

### – టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, ఆగస్టు 23ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దిగువ గొట్టివీడు గ్రామంలో పర్యటించిన రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం గ్రామం మొత్తం కలయ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుచూపు ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంరతి కావాలన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిచి తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే యువతకు ఉద్యోగ అవకాశాలు రావడమే కాకుండా రాజకీయంగా యువతకు పెద్దపీట వేస్తారని చెప్పారు. దీనికోసం అందరూ కలిసికట్టుగా కృషి చేసి చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గొట్టివీడు కస్పాలో అనారోగ్యంతో బాధపడుతూ డిచార్జి అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న బాబునాయక్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిసి నాయకులు రఘునాథ, కదిరి, చెన్నప్ప, బెల్లం సహదేవరెడ్డి, దిగువగొట్టి వీడు నాయకులు, మాజీ ఎంపిటిసి నాగేశ్వర, రామాంజులు, శ్రీనాథ, మాజీ డీలర్ నాయక్, బిసి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌కు డాక్టరేట్

పులివెందుల, ఆగస్టు 23, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌కు అంతర్జాతీయ థియోలాజికల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. సామాజిక సేవా విభాగంలో ఈయన అందిస్తున్న సేవలను గుర్తించిన విశ్వవిద్యాలయం మంగళవారం విజయవాడ తుమ్మలపల్లె కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో వరప్రసాద్‌కు డాక్టరేట్ అందించారు. ఆ యూనివర్శిటీ విజయవాడ ప్రతినిధి జాన్‌వెస్లీ చేతుల మీదుగా ఈయన డాక్టరేట్ అందుకున్నారు.

## మెయిన్‌రోడ్డులో ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి

పులివెందుల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :



పులివెందుల పురపాలిక సంఘం మోడల్‌టౌన్‌లో భాగంగా సెంట్రల్ బోలేవార్డు అభివృద్ధి కోసం రోడ్డుకు ఇరువైపులా చివర అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పాత ఆర్టీసీ బస్టాండు నుండి సత్రం స్కూల్ వరకు డివైడర్ నుంచి ఒకవైపు 33 అడుగులు, మరోవైపు 33 అడుగులు ఉండాల్సి ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో యజమానులు స్వచ్ఛంధంగా కొలతలు వేసుకుని ఆక్రమణలు ఉంటే తొలగించుకోవాలని మున్సిపల్ కమీషనరు తెలిపారు. అంతేకాకుండా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఆయా సర్కిళ్లలో ఆక్రమణలు తొలగించాలని కమీషనరు కోరారు.

## అవినీతి ఆరోపణలు హేయమైన చర్య

వేంపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :



ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాపై బీజేపీ నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలు హేయమైన చర్య అని వేంపల్లె ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు అన్నారు. వేంపల్లెలో మంగళవారం పులివెందుల నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనరు రహంతుల్లా మాట్లాడుతూ ఏపీ బీజేపీ నాయకులు తెలిసి తెలియని అవగాహన లేని మాటలు మాట్లాడి మంచి పాలనను అందించే ఒక మంచి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారన్నారు. 8ఏళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం దేశం కోసం, దేశ ప్రజల కోసం ఏం ఏసిందో బీఏపీ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాపై ఇప్పటికైనా అవినీతి ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## ఘనంగా ఆంధ్రకేసరి జయంతి ఉత్సవం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంధాలయ అధికారి మండల శ్రీనివాసులు ఆధ్వర్యంలో 150వ టంగుటూరు ప్రకాశం పంతులు జన్మదినోత్సవాన్ని ఘనంగా పాఠకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశసేవలో ఆంధ్రకేసరికి ప్రత్యేక అధ్యయనమని ఆయన అన్నారు. అనంతరం గ్రంధాలయానికి వచ్చిన పాఠకులు ఆంధ్రకేసరి జీవిత చరిత్రను పాఠకులకు వివరించారు. అనంతరం మిఠాయిలను పాఠకులకు పంచిపెట్టారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి

### మరోకరికి తీవ్ర గాయాలు

ఒంటిమిట్టఆగస్టు23ప్రబాతవార్త:



మండలంలోని పెద్దకొత్తపల్లికు చెందిన కట్టావెంకటేశ్వర్లు(45) విద్యుత ఘాతానికి గురై మృతి చెందారు. వివరాలు ఇలా వున్నారు. మృతుడు కొంత కాలంనుంచి విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద పని చేస్తు న్నారు. ఆందులో బాగంగా మంగళవారం మండలంలోని సీతాపురం లోని పోలాలలో విద్యుత పనులు చేసేందుకు వెళ్ళారు. పాత ట్రాన్స్‌ఫారం తోలగించి కొత్త ట్రాన్స్‌ఫారం ను ఆమరుస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పనులు చేస్తున్న సమయంలోవిద్యుత్ సరఫరా కావడంతో వెంకటేశ్వర్లు విద్యుత్ షాకుకుగురైనారు. ఆతన్ని కాపాడబోయిన పిడుగు కొండారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో వైద్యం కోసం కడపకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమెదు చేశారు.